భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

1, జనవరి 2026, గురువారం

భారత్ సమాచార్

# రెంజల్ జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించిన బోధన్ సబ్‌కలెక్టర్



**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా**: బోధన్ సబ్ కలెక్టర్ బుధవారం రెంజల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (LIP) తీరును, బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభను సమీక్షించారు. విద్యార్థుల జవాబు పత్రాలను తనిఖీ చేయడంతో పాటు, వారితో స్వయంగా మాట్లాడి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులను వారి ప్రదర్శన ఆధారంగా పెర్ఫార్మర్స్, పీర్ లెర్నర్స్, టీచర్ సపోర్టెడ్ గ్రూపులుగా విభజించి, ముఖ్యంగా 'సి' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. మార్చి 2026 నాటికి వెనుకబడిన విద్యార్థులందరూ కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు సిద్ధం చేసిన కార్యాచరణను పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

© 2026 Bharath Samachar